# ముస్లింలకు సముచిత స్థానం కల్పించిన కేసీఆర్





సత్తుపల్లి రూరల్: మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి, హాజరైన ముస్లింలు, తల్లాడ: మాట్లాడుతున్న ఎంపీ బండి

### ఆత్మీయ సమ్మేళనాల్లో రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి

సత్తుపల్లి రూరల్, నవంబర్ 22: ముస్లింలకు రాష్ట్రంలో సముచిత స్థానం కల్పించిన మహనీయుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి అన్నారు. బుధవారం లక్ష్మీప్రసన్న ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ముస్లిం ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నన్ను గుర్తించి రాజకీయాల్లోకి పిలిచి ఉన్నతమైన పదవి కట్టబెట్టారని, దానికోసం నేను కట్టుబడి ఉన్నానన్నారు. తెలంగాణ వచ్చాక కేసీఆర్ ముస్లింలను ఎంతో అభివృద్ధి చేశారని, తొలుత హోం మినిస్టర్ పదవి కూడా ముస్లింకే ఇచ్చారన్నారు. కులమతాలతో పనిలేని నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ముస్లింలకు ఇఫ్తార్‌విందు, రంజాన్ తోఫా, షాదీముబారక్‌తో పాటు షాదీఖానాలు ఏర్పాటు చేసిన వ్యక్తి కేసీఆర్ అన్నారు. ప్రత్యేక బడ్జెట్ కేటాయించి మసీదులో పనిచేసే సదర్‌లకు వేతనాలు ఏర్పాటు చేసింది తెలంగాణ ప్రభుత్వమేనన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక మతసామరస్య గొడవలు లేవని, హైదరాబాద్ వంటి పట్టణాలు ప్రశాంతంగా ఉన్నాయన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి వెంకటవీరయ్య అని, ఆయనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. సాయిస్ఫూర్తి ట్రస్టు ద్వారా ఎంతో మందికి సహాయ, సహకారాలు అందించానని, హెటిరో డ్రగ్స్ ద్వారా కొన్ని వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించానన్నారు. ముస్లిం యువతలో క్వాలికేషన్ ఉన్నవారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, ఎన్టీఆర్ కాలువ మసీద్‌కు టాయిలెట్స్ కావాలంటే కావాల్సిన ఏర్పాట్లు చేస్తామన్నారు. తమ ట్రస్టు ద్వారా క్యాన్సర్ ఆసుపత్రిలో మహిళలకు ఉచిత వైద్యం అందించేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. శ్మశాన వాటిక కావాలని అడగ్గా స్థలం చూసుకోండి సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు బాజీ, చాంద్‌పాషా, జిన్ని, రఫీ, సర్దార్, మౌలానా, అమీర్‌బాషా, యాసీన్, దిలావర్, మహిళలు పాల్గొన్నారు.

### సండ్ర విజయానికి కృషి చేయాలి..బండి

తల్లాడ, నవంబర్ 22: నిత్యం ప్రజాసమస్యల పరిష్కారం, అభివృద్ధే తన లక్ష్యమంటూ పరితపించే సండ్ర వెంకటవీరయ్యను నాల్గోసారి అఖండ మెజార్టీతో గెలిపించాలని రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కుర్నవల్లి, రామానుజవరం గ్రామాల్లో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సండ్ర గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. సీఎం కేసీఆర్ సాకారంతో సత్తుపల్లి నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి చేశారు. సండ్ర వెంకటవీరయ్య రాష్ట్రంలోనే మంచి పేరు సాధించారన్నారు. అటువంటి వ్యక్తిని నాల్గోసారి గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ దిరిశాల ప్రమీల, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ దుగ్గిదేవర వెంకట్‌లాల్, సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్‌రెడ్డి, సర్పంచ్‌లు అయిలూరి లక్ష్మి, శీలం కోటారెడ్డి, పోతురాజు వెంకటయ్య, షేక్ హుస్సేన్, దిరిశాల దాసురావు, దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, అయిలూరి శివారెడ్డి పాల్గొన్నారు.

### సండ్ర ఉంటే సమాజం బాగుంటుంది..

వేంసూరు, నవంబర్ 22: పిలిస్తే పలికే సండ్ర ఉంటే సమాజం బాగుంటుందని రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మర్లపాడు బీఆర్ఎస్ కార్యాలయంలో ఆర్ఎంపీల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. కరోనా సమయంలో కేసీఆర్ తీసుకున్న నిర్ణయాల వల్ల రాష్ట్రంలో ఎక్కువ ప్రాణ నష్టం జరగలేదన్నారు. మీరు వైద్య వృత్తిలో ఉన్నందున ప్రస్తుతం జరుగుతున్న వాస్తవాలను ప్రజలకు తెలపాలన్నారు. కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చాలని, ఎమ్మెల్యే సండ్రకు మీ ఆశీర్వాదం కావాలని తెలిపారు. 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటువేసి సండ్రను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ఆర్ఎంపీలు పాల్గొన్నారు.

### ముగ్గు @ ఓట్ ఫర్ కారు



ఓట్ ఫర్ కార్ అంటూ ఓ మహిళ వేసిన ముగ్గు

సత్తుపల్లి టౌన్, నవంబర్ 22: పట్టణానికి చెందిన 4వ వార్డు కౌన్సిలర్ మట్టా ప్రసాద్ ఇంటి వద్ద కౌన్సిలర్ మాతృమూర్తి కృష్ణవేణి బీఆర్ఎస్ మీద ఉన్న అభిమానంతో ప్రతిరోజూ ఇంటి ముందు ముగ్గు వేసి తనదైన శైలిలో కేసీఆర్‌కు కారు గుర్తుకు ఓటేయాలని ప్రచారం చేస్తున్నారు. కృష్ణవేణిని 'నమస్తే తెలంగాణ' పలకరించగా తెలంగాణ వచ్చాక కేసీఆర్ ప్రభుత్వంలో ఇస్తున్న కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, వృద్ధాప్య పింఛన్లు వంటి సంక్షేమ పథకాలు ఎంతో ఆకర్షించాయని, ఇలాంటి ప్రభుత్వం ఎప్పుడూ రావాలని తనవంతుగా ముగ్గు వేస్తూ ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు.

### కందాళ , సంభాని సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

ఖమ్మం రూరల్, నవంబర్ 22: తిరుమలాయపాలెం మండల మాజీ జడ్పీటీసీ యలకొండ నాగేశ్వరరావు, సాంబమ్మ దంపతులు బుధవారం మండలంలోని సాయిగణేశ్‌నగర్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరక్టర్ చావా వేణు, ఎమ్మెల్యే కందాళ సతీమణి విజయమ్మ, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నిత్యం మన మధ్య ఉండే సండ్రను గెలిపిద్దాం






పెనుబల్లి: పార్టీలో చేరిన వారితో సండ్ర , సత్తుపల్లి టౌన్:పార్టీలో చేరిన వారితో మాజీ మంత్రి సంభాని, కల్లూరు: చంద్రుపట్లలో సండ్ర తనయులను సన్మానిస్తున్న నాయకులు, కార్యకర్తలు, సత్తుపల్లి రూరల్: నారయ్యను పార్టీలోకి ఆహ్వానిస్తున్న సండ్ర

సత్తుపల్లి టౌన్, నవంబర్ 22: సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యకు తెలంగాణ ప్రైవేటు టీచర్స్ ఫోరం బుధవారం సంపూర్ణ మద్దతు తెలిపింది. సంఘం జిల్లా అధ్యక్షుడు కొరకొప్పు రామారావు మాట్లాడుతూ పేదప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. సండ్ర గెలుపు కోసం ఐదు మండలాల్లోని ప్రైవేటు టీచర్లు, మండల, యువజన కమిటీలు నిస్వార్థంగా పనిచేసి నాలుగోసారి ఎమ్మెల్యేగా సండ్రను గెలిపించి అసెంబ్లీకి పంపాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మల్లెల్లి శ్రీనివాస్, జిల్లా సభ్యుడు ఏసుబాబు, డివిజన్ మాజీ అధ్యక్షుడు గోరెంట్ల వంశీకృష్ణ, పెద్దిరెడ్డి పురుషోత్తం, డీ మురళి, రాంబాబు, ఉస్మాన్ పాల్గొన్నారు.





సత్తుపల్లి: సండ్రకు మద్దతు తెలుపుతున్న ప్రైవేట్ టీచర్స్, సత్తుపల్లి: ఎన్టీఆర్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు, తల్లాడ: వెంకటరామునితండాలో..

### బీఆర్ఎస్‌లో చేరిలు

పెనుబల్లి, నవంబర్ 22: బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య సమక్షంలో బుధవారం మండలంలోని బ్రాహ్మళకుంట గ్రామంలోని పలు కుటుంబాలు చేరారు. వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అయ్యప్పమాలధారంలో ఉన్నప్పటికీ సండ్రపై అభిమానంతో బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్కినేని అలేఖ్య, జడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, బానోత్ క్షత్రియ, ఇస్లావత్ రాంబాబు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లోకి బీఎస్పీ నాయకుడు

సత్తుపల్లి రూరల్, నవంబర్ 22: మండలంలోని సదాశివునిపాలెంలో బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య సమక్షంలో బీఎస్పీ నాయకుడు గద్దల నారయ్య మంగళవారం రాత్రి బీఆర్ఎస్‌లో చేరారు. ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సండ్ర మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను చూసి పార్టీలో చేరారన్నారు. కార్యక్రమంలో సదాశివునిపాలెం సర్పంచ్ తుంబూరు సరస్వతి, నాయకులు తుమ్మూరు దామోదరరెడ్డి, తుమ్మూరు ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### 60కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక

సత్తుపల్లి, నవంబర్ 22: పట్టణంలోని ఎన్టీఆర్ నగర్‌కు చెందిన 60 కుటుంబాలు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీమంత్రి సంభాని చంద్రశేఖర్ సమక్షంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి సంభాని గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సంభాని మాట్లాడుతూ పార్టీలో చేరిన వారితో పాటు ప్రతిఒక్కరూ బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర గెలుపు కోసం కష్టపడి పనిచేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొర్రపాటి సాల్మన్‌రాజు, నాయకులు గోళ్ల అప్పారావు, కాలం కృష్ణ, ఎస్కే నజీర్, నాసీర్, ఎస్కే వలీ, సత్యవతి, వెంకటేశ్వరరావు, శ్రీను, బషీర్, దస్తగిరి, రాఘవులు, మాధవరావు, బాబీ, మైబూబీ, సమీనా, జానీ, బుడే, మైబు, మీర్జా వలి, నాగరాజు, బాలు, లాలు, హమీద్, జయరాజు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### సండ్ర సతీమణి ఇంటింటి ప్రచారం

సత్తుపల్లి టౌన్, నవంబర్ 22: సండ్ర వెంకటవీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ ఆయన సతీమణి మహాలక్ష్మి బుధవారం పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో సండ్రను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆమె వెంట నాయకులు వల్లభనేని పవన్, వీరపనేని బాబి, మేకల భవానీ, రాజేశ్వరి తదితరులు ఉన్నారు.

### చంద్రుపట్లలో సండ్ర తనయుల ప్రచారం

కల్లూరు, నవంబర్ 22: సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య గెలుపు కోసం ఆయన కుమారులు భార్గవ్, తేజ బుధవారం మండలంలోని చంద్రుపట్లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సండ్రను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో నాయకులు కాటంనేని వెంకటేశ్వరరావు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### సత్తుపల్లిలో..

సత్తుపల్లి, నవంబర్ 22: సండ్ర వెంకటవీరయ్య గెలుపు కోసం పట్టణంలోని ఎన్టీఆర్‌నగర్‌లో డీసీసీబీ డైరెక్టర్ చల్లగుళ్ల కృష్ణయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో సండ్రను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చాంద్‌పాషా, మదీనాబాషా, జిన్ని పాల్గొన్నారు.

### వెంకటరామునితండాలో..

తల్లాడ, నవంబర్22: మండలంలోని వెంకటరామునితండాలో ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, రైతుబంధు సమితి మండల కన్వీనర్ దుగ్గిదేవర వెంకట్‌లాల్ ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుపై ఓటువేసి సండ్ర వెంకటవీరయ్యను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి జరగాలంటే మరోసారి కేసీఆర్ ప్రభుత్వాన్ని, సండ్ర నాయకత్వాన్ని బలపర్చాలని కోరారు.

### వేంసూరులో..

వేంసూరు, నవంబర్ 22: సండ్ర వెంకటవీరయ్య గెలుపు కోరుతూ మండలంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుపై ఓటువేసి సండ్ర వెంకటవీరయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కోటిస్వామి, గోపాలస్వామి, రామాల మోహన్‌రావు, పుష్ప, శ్రీనివాస్, లాల్ పాల్గొన్నారు.